# పత్రికా ప్రకటన

**తేది:08.08.2023**

ద్రావిడ విశ్వవిద్యాలయం కన్నడ విభాగం ఆచార్య కె.శారద ఆధ్వర్యంలో "కన్నడ దళిత ఉద్యమం మరియు సాహిత్యం" అన్న అంశంపై ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మైసూరు విశ్వవిద్యాలయం కన్నడ విభాగం ప్రొఫెసర్ ఎమ్.ఎస్.శేఖర్ విచ్చేసి ప్రసంగిస్తూ... కన్నడలో దళిత ఉద్యమం పుట్టుక, అభివృద్ధి గురించి ఆయన వివరించారు. తెలుగు సాహిత్యంలో ముఖ్యంగా దిగంబర కవిత్వం మరియు దళిత ఉద్యమం 1970లో కన్నడ దళిత సాహిత్యాన్ని బాగా ప్రభావితం చేసిందని అన్నారు. దళిత ఉద్యమం దళితుల ఆత్మగౌరవాన్ని సుసంపన్నం చేసిందన్నారు. ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా ఉద్యమ విధానాలు మారుతున్నాయని అన్నారు.

వర్శిటీలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమాలను విద్యార్థినీ విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి సూచించారు. ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని వర్శిటీలో ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.

అనంతరం ప్రత్యేక వక్తగా విచ్చేసిన ప్రొఫెసర్ ఎమ్.ఎస్.శేఖర్‌ను వర్శిటీ తరపున శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య జయలలిత, డా.దుర్గాప్రవీణ్, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**– డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్, పిఆర్‌ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**


ದ್ರಾವಿಡ ವಿಶ್ವವಿದ್ಯಾಲಯ,
ವಿಶೇಷ ಉಪನ್ಯಾಸ
ದಲಿತ ಚಳವಳಿ ಮತ್ತು ಕನ್ನಡ ಸಾಹಿತ್ಯ
ಸಂಪನ್ಮೂಲ ವ್ಯಕ್ತಿಗಳು :
ಪ್ರೊ.ಎಂ.ಎಸ್.ಶೇಖರ್
ಮೈಸೂರು ವಿಶ್ವವಿದ್ಯಾನಿಲಯದ
ಪಿ.ಜಿ.ಅಧ್ಯಯನ ಕೇಂದ್ರ
ಹೇಮಗಂಗೋತ್ರಿ, ಹಾಸನ
ಮುಖ್ಯಸ್ಥರು
ಕನ್ನಡ ಭಾಷೆ ಮತ್ತು ಅನುವಾದ ಅಧ್ಯಯನ ವಿಭಾಗ
ದ್ರಾವಿಡ ವಿಶ್ವವಿದ್ಯಾಲಯ, ಕುಪ್ಪಂ
ದಿನಾಂಕ : 03.08.2023, ಗುರುವಾರ
ಸ್ಥಳ : ಕನ್ನಡ ಭಾಷೆ ಮತ್ತು ಅನುವಾದ ಅಧ್ಯಯನ ವಿಭಾಗ,
ದ್ರಾವಿಡ ವಿಶ್ವವಿದ್ಯಾಲಯ, ಕುಪ್ಪಂ
MAXHUB

